





తప్పని నిరీక్షణ!

రేషన్‌కార్డుల కోసం ఎదురుచూపులు

- తొమ్మిదేళ్లుగా రేషన్‌కార్డులు నోచుకోని బీపీఎల్ కుటుంబాలు
- ప్రభుత్వ పథకాలకు దూరమవుతున్న పేదలు
- పెండింగ్ దరఖాస్తులు 22 వేలకు పైనే..
- భూపాలపల్లి జిల్లాలో ప్రస్తుతం ఉన్న కార్డులు 1,23,659

భూపాలపల్లి, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): నిరుపేదలకు నిరీక్షణ తప్పడం లేదు. కొత్త రేషన్‌కార్డుల కోసం ఏళ్లతరబడి ఎదురుచూస్తున్నా మోక్షం కలగడం లేదు. తొమ్మిదేళ్ల క్రితం నిలిచిపోయిన రేషన్‌కార్డుల జారీ ప్రక్రియ నేటికీ పునరుద్ధరించుకోలేదు. దీంతో దారిద్ర్య రేఖకు దిగువనున్న (బీపీఎల్) కుటుంబాలకు నిరాశే ఎదురవుతోంది. ఆహారభద్రతతోపాటు సంక్షేమ పథకాలకు ఈ కార్డే కీలకం కావడంతో దీనికి ప్రాధాన్యం సంతరించుకుంది. రేషన్‌కార్డులు జారీకాక అనేక కుటుంబాలు సంక్షేమ పథకాలకు దూరమవుతున్నారు. రైతులు సైతం సర్కారు ఇచ్చే సబ్సిడీకి నోచుకోవడం లేదు. ఇదే క్రమంలో కొత్త రేషన్‌కార్డులు జారీ చేస్తామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇటీవల ప్రకటించడంతో దారిద్ర్యరేఖకు దిగువనున్న కుటుంబాల్లో ఆశలు చిగురించాయి.

తెలంగాణ ఏర్పాటు అయ్యాక కొత్త రేషన్‌కార్డుల జారీ స్తంభించిపోయింది. 2012లో బీఆర్ఎస్ ప్రభుత్వం కొలువుదీరాక అంతంత మాత్రంగానే కార్డులు మంజూరు చేసింది. ఆ తర్వాత ఈ ప్రక్రియను నిలిపివేసింది. దీంతో తొమ్మిదేళ్లుగా అనేక కుటుంబాలు కార్డుల కోసం ఎదురుచూస్తున్నారు. తాజాగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తెల్లరేషన్ కార్డులకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో దరఖాస్తుదారుల్లో కొత్త ఆశలు చిగురించాయి. అయితే.. ఆరు నెలలుగా ఇదిగో కార్డు.. అదిగో కార్డు అంటూ ఊరించడం తప్ప మోక్షం కలగడం లేదు. రేషన్‌కార్డులు జారీకి ఇప్పటి వరకు ఎలాంటి మార్గదర్శకాలను రేవంత్‌రెడ్డి సర్కారు ప్రకటించకపోవడంతో దరఖాస్తుదారుల్లో నైరాశ్యం నెలకొంది. తొమ్మిదేళ్ల కాలంలో కొత్త కార్డుల కోసం అనేక మంది దరఖాస్తులు చేసుకున్నారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఆయా సంక్షేమ పథకాలతోపాటు కార్డుల కోసం మళ్లీ అర్జీ పెట్టుకున్నారు. ఇది వరకు దరఖాస్తు చేసుకోని వారే కాకుండా కొత్తవారు కూడా అప్లయ్ చేశారు. ఈ క్రమంలో త్వరలోనే కొత్తకార్డులు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించినా అందుకు సంబంధించిన మార్గదర్శకాలను వెల్లడించలేదు. ఇంతలోనే పార్లమెంటు ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో ఈ ప్రక్రియకు బ్రేక్ పడింది.

22వేలకు పైగా దరఖాస్తులు..

భూపాలపల్లి జిల్లాలోని 12 మండలాలు ఉన్నాయి. వీటి పరిధిలో మొత్తం 1,23,659 తెల్లరేషన్ కార్డులు ఉండగా ప్రతినెలా 2 వేల మెట్రిక్ టన్నుల బియ్యం పంపిణీ జరుగుతోంది. కార్డులేక దరఖాస్తు చేసుకున్న వారు సుమారు 22 మంది ఉన్నారు. ఇప్పటికే కార్డులు ఉన్నవారికి ఈ-కేవైసీ ప్రక్రియ కొనసాగుతుండగా కొత్తగా రేషన్‌కార్డుల కోసం భూపాలపల్లి జిల్లాలో భారీగానే దరఖాస్తులు వచ్చాయి. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీల పథకంలో రేషన్‌కార్డులే కీలకం కావడంతో వాటి కోసం దరఖాస్తుదారులు వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నారు. ఉచిత విద్యుత్, పెన్షన్ల మంజూరు, ఆరోగ్యశ్రీ, గ్యాస్ సబ్సిడీ వంటి సంక్షేమ పథకాలకు రేషన్ కార్డులు తప్పనిసరి. దీంతో ప్రభుత్వం రేషన్‌కార్డుల జారీ ప్రక్రియను ప్రభుత్వం ఎప్పుడు ప్రారంభిస్తుందా..? అని దరఖాస్తుదారులు ఎదురుచూస్తున్నారు. ఇటీవల రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కార్డుల జారీపై ప్రకటన జారీ చేయడంతో దరఖాస్తుదారుల్లో ఆశ నెలకొంది. అయితే.. ఈ ప్రక్రియ ఎప్పటి నుంచి ప్రారంభమవుతోందో స్పష్టత లేదు. ప్రభుత్వ వెబ్‌సైట్‌లో కొత్త రేషన్‌కార్డుల లింక్ ఓపెన్ కావడం లేదు.

ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలకు రేషన్‌కార్డులే ప్రామాణికం కావడంతో వాటిని త్వరిగతగతిన మంజూరు చేయాలని పేదలు కోరుతున్నారు. తొమ్మిదేళ్లుగా కొత్త జంటలు రేషన్ కార్డులు పొందలేక పోవడంతో సంక్షేమ పథకాలు అందక వారు నష్టపోతున్నారు. మృతుల పేర్లు తొలగించి, కొత్త పేర్లు చేర్చి అర్హులైన వారికి రేషన్‌కార్డులు జారీ చేయాలనే డిమాండ్ ప్రజల్లో ఉంది.

జిల్లాలో ఉన్న రేషన్‌కార్డులు ఇవే..

భూపాలపల్లి	20,393
చిట్యాల	11,339
గణపురం	11,383
కాటారం	11,397
మహదేవపూర్	10,057
మల్హర్	8871
మొగుళ్లపల్లి	11,581
మహాముత్తారం	8,429
పలిమెల	2320
రేగొండ,గోరి కొత్తపల్లి	19,223
టేకుమట్ల	8,566

వంతెన మరమ్మతు పనులను వేగవంతం చేయాలి

భూపాలపల్లి కలెక్టర్ భవేశ్ మిశ్రా



వంతెన పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ భవేష్ మిశ్రా

టేకుమట్ల, జూన్ 12: గత ఏడాది వర్షాకాలంలో టేకుమట్ల-రాఘవరెడ్డిపేట గ్రామాల మధ్య దెబ్బతిన్న వంతెన మరమ్మతు పనులను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను భూపాలపల్లి కలెక్టర్ భవేష్ మిశ్రా ఆదేశించారు. వంతెన మరమ్మతు పనులను ఆయన బుధవారం పరిశీలించి ఆర్అండ్‌బీ డీఈ రమేష్‌కు, కాంట్రాక్టర్‌కు పలు సూచనలు చేశారు. వంతెన నిర్మాణంలో నాణ్యత పాటించాలన్నారు. వర్షంకాలం ప్రారంభమైన నేపథ్యంలో త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. వంతెన నిర్మాణ ప్రదేశంలో నిలిచిన వర్షపు నీటిని తోడేసి పనులకు ఆటంకం కలగకుండా చూడాలన్నారు. అనంతరం మండల కేంద్రంలో మిషన్ భగీరథ సర్వేను పరిశీలించారు. సర్వేను పారదర్శకంగా నిర్వహించాలన్నారు. ఆయన వెంట ఎంపీడీవో అనిత, ఎంపీవో సురేష్ తదితరులు ఉన్నారు.

నిరంతరాయంగా విద్యుత్ అందించాలి

ట్రాన్స్‌కో సీఎండీ వరుణ్‌రెడ్డి



రేగొండలోని సబ్‌స్టేషన్ పనులను పరిశీలిస్తున్న ట్రాన్స్‌కో సీఎండీ వరుణ్‌రెడ్డి

భూపాలపల్లిటౌన్, జూన్ 12: విద్యుత్ వినియోగదారులకు నిరంతరంగా విద్యుత్ సరఫరాను అందించాలని టీజీ ఎన్‌పీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్‌రెడ్డి అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. జిల్లాలోని పలు సబ్‌స్టేషన్లను ఆయన బుధవారం పరిశీలించారు. సబ్‌స్టేషన్లలో నూతనంగా జరుగుతున్న పనులను వేగవంతం చేయాలన్నారు. జిల్లాలోని అన్ని 33/11కేవీ సబ్‌స్టేషన్లకు 33కేవీ మెయిన్ ఫీడర్‌తో పాటు మరో ప్రత్యామ్నాయ ఫీడర్ ఉండేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ఏదైనా అనుకోని సమయంలో మెయిన్ లైన్‌లో సమస్య వస్తే ప్రత్యామ్నాయ ఫీడర్ ద్వారా విద్యుత్ సరఫరా చేసి అంతరాయం లేకుండా చూడొచ్చని అన్నారు. 11కేవీ, 33కేవీ లైన్లో అంతరాయం లేకుండా నిరంతరం నాణ్యమైన విద్యుత్ అందించాలని సూచించారు. కొత్త కనెక్షన్లు తీసుకునే వ్యవసాయదారులకు యద్ధ ప్రాతిపదికన పనులు పూర్తిచేసి సర్వీసులను రిలీజ్ చేయాలన్నారు. ఆయన వెంట భూపాలపల్లి ఎస్ఈ మల్హార్ నాయక్, డీఈ నాగరాజు, ఎంఆర్టీ డివిజనల్ ఇంజనీర్ సదానందం, ఏడీఈలు, ఏఈలు తదితరులు ఉన్నారు.

బడిలో సందడి

తెరుచుకున్న పాఠశాలు

భూపాలపల్లి జిల్లాలో 420 బడుల్లో తరగతులు ప్రారంభం

30 స్కూల్స్‌లో జీరో అటెండెన్స్

వంద శాతం హాజరైన ఉపాధ్యాయులు



భూపాలపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు వస్తున్న విద్యార్థులు

భూపాలపల్లిటౌన్, జూన్ 12: బడిగంట మోగింది. పాఠశాలలు బుధవారం పునఃప్రారంభమయ్యాయి. దీంతో విద్యార్థులు బడిబాట పట్టారు. తొలిరోజు భూపాలపల్లి జిల్లాలో విద్యార్థుల హాజరు శాతం తక్కువగానే ఉన్నప్పటికీ ఉపాధ్యాయులు వంద శాతం హాజరయ్యారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, కలెక్టర్ భవేష్‌మిశ్రా తొలిరోజు తరగతులను ప్రారంభించారు. విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫారాలు పంపిణీ చేశారు.

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 450 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. 420 పాఠశాలల్లో తరగతులు ప్రారంభం కాగా 30 పాఠశాలల్లో విద్యార్థులు పూర్తిగా గైర్హాజరయ్యారు. దీంతో వీటిలో పది పాఠశాలలను తొలిరోజు తెరవ లేదని తెలిసింది. ఆయా పాఠశాలల్లో ఇద్దరు చొప్పున ఉపాధ్యాయులు ఉన్నప్పటికీ విద్యార్థులు లేకపోవడంతో ఆ పాఠశాలలు తెరుచుకోలేదు. కొన్ని పాఠశాలల్లో విద్యార్థులను తీసుకొచ్చేందుకు ఉపాధ్యా యులు ప్రయత్నిస్తున్నారు. తొలిరోజు ఉపాధ్యాయులు వందకు వంద శాతం హాజరు కాగా భూపాలపల్లి మండలం కమలాపూర్ హెచ్ఎం, ఇన్‌చార్జి ఎంఈవో దేవానాయక్ లీవ్‌లో ఉన్నారు.

హాజరు శాతా ఇలా..

కాటారం మండలంలో 46 పాఠశాలలు ఉండగా 23శాతం మంది విద్యార్థులు మాత్రమే హాజరయ్యారు. ఉపాధ్యాయులు వంద శాతం హాజరయ్యారు. భూపాలపల్లి మండలంలో 57 పాఠశాలలు ఉండగా విద్యార్థులు 37శాతం, ఉపాధ్యాయులు 99.01 శాతం హాజరయ్యారు. ఈ మండలంలో ఎంఈవో లీవ్‌లో ఉండగా చిట్యాల మండల ఎంఈవోకు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు. గోరికొత్తపల్లిలో 20 పాఠశాలలు ఉండగా 40శాతం మంది విద్యార్థులు, వంద శాతం ఉపాధ్యాయులు హాజరయ్యారు. గణపురం లో 40శాతం, ఇద్దరు మినహా ఉపాధ్యాయులందరూ హాజరయ్యారు. మహాముత్తారంలో 24 శాతం, మల్హర్‌లో 41శాతం, చిట్యాలలో 38శాతం, రేగొండలో 30శాతం, టేకుమట్లలో 90శాతం, మహదేవపూ ర్‌లో 25శాతం హాజరయ్యారు. పలిమెలలో 600 మంది విద్యార్థులకు 150 మంది మాత్రమే హాజరయ్యారు. ఉపాధ్యాయులు దాదాపు అందరూ హాజరైనట్లు డీఈవో రామ్‌కుమార్ తెలిపారు.



భూపాలపల్లి జడ్పీహెచ్ఎస్‌లో గంట కొడుతున్న ఉద్యోగి

తెరుచుకోని పాఠశాలలు ఇవే..

జిల్లాలోని పలు మండలాల్లోని ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులు లేక ఆయా పాఠశాలలు తెరుచుకోలేదు. ఉపాధ్యాయులు ఉన్నప్పటికీ జీరో ఎన్‌రోల్‌మెంట్‌లో ఉండటంతో ఉపాధ్యాయులు నామమాత్రంగా హాజరయ్యారు. ఇందులో భాగంగా భూపాలపల్లి మండలంలోని కుందయ్యపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల, రేగొండ మండలంలోని జంషెడ్‌బేగ్‌పేటలోని ప్రాథమిక పాఠశాలలో తాళాలు తెరుచుకోలేదు. జిల్లాలో ఇలాంటివి 30 పాఠశాలలు ఉన్నట్లు విద్యాశాఖ అధికారులే గుర్తించడం విశేషం. ఒకవేళా ఆయా పాఠశాలల్లో నెలరోజుల్లో పిల్లలను తీసుకొచ్చే పరిస్థితి ఉపాధ్యాయులు చేయకపోతే ఉపాధ్యాయులను వేరొక పాఠశాలకు పంపించే చర్యలు తీసుకోనున్నట్లు అధికారులు తెలిపారు.

పాఠశాల పండుగ.. చదువులు నిండుగా

- తెరుచుకున్న పాఠశాలలు
- అందంగా ముస్తాబుచేసిన ఉపాధ్యాయులు
- పువ్వులు ఇచ్చి బాలలకు స్వాగతం
- తొలిరోజు నామమాత్రంగా హాజరుశాతం



ములుగు మండలం జంగాలపల్లి ప్రాథమికోన్నత పాఠశాల హాజరైన విద్యార్థులు

ములుగు, జూన్ 12: నూతన విద్యాసంవత్సరం ఘనంగా ప్రారంభమైంది. నెలన్నర రోజుల వేసవి సెలవుల తర్వాత పండగ వాతావరణంలో పాఠశాలలు తెరుచుకున్నాయి. తరగతి గదులు, ప్రాంగణాలను శుభ్రం చేయించిన ఉపాధ్యాయులు మామిడి, అరటి తోరణాలు, పూలదండలు, రంగురంగుల బెలూన్లతో అలంకరించారు. తొలిరోజు బడికి వచ్చిన విద్యార్థులకు పువ్వులతో స్వాగతం పలికారు. సుదీర్ఘ సెలవుల తర్వాత బడిని చూసిన ఆనందంలో బాలలు కేరింతలు కొట్టారు. జిల్లా వ్యాప్తంగా బడిబాట కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుండగా బుధవారం ప్రభుత్వ యాజమాన్యంలోని 552 పాఠశాలలు (372 ప్రాథమిక, 68ప్రాథమికోన్నత, 112ఉన్నత) తెరుచుకున్నాయి. ఉపాధ్యాయులంతా విధులకు హాజరయ్యారు. అయితే.. విద్యార్థుల హాజరుశాతం సంపూర్ణంగా నమోదు కాలేదు. తొలిరోజు కొంతమందే బడికి వచ్చారు. ఈనెల 19 వరకు బడిబాట కార్యక్రమం కొనసాగుతుండగా అడ్మిషన్ ప్రక్రియ ముగిసిన తర్వాత విద్యార్థులు పూర్తిస్థాయిలో హాజరయ్యే అవకాశముందని విద్యాశాఖ వర్గాలు చెబుతున్నాయి. ములుగు మండలం జంగాలపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన నూతన విద్యాసంవత్సర ప్రారంభ కార్యక్రమంలో డీఈవో పాణిని పాల్గొన్నారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలను పంపిణీ చేశారు. ఇదేరీతిన జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో మొదటిరోజు హాజరైన విద్యార్థులకు యూనిఫారాలు, పాఠ్యపుస్తకాలను అందించారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీశిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క చేతుల మీదుగా ఈనెల 13న యూనిఫాం, పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించనున్నారు.



అరటి, మామిడి తోరణాలతో అలంకరించిన గోవిందరావుపేట జడ్పీహెచ్ఎస్

WANTED

Wanted High School Telugu and Science, Primary English & Social Teachers.

Others : PETs

CHAITANYA Modal High School

Parkal

Cell : 7337069698

అప్పుల బాధతో కౌలురైతు ఆత్మహత్య



చంద్రు (ఫైల్)

కాటారం, జూన్ 12: అప్పుల బాధతో కౌలు రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై అభినవ్ తెలిపిన వివరాల ప్రకారం.. మద్దులపల్లికి చెందిన గడ్డం చంద్రు (34) వ్యవసాయ కూలిగా పనిచేస్తూ భార్య, ముగ్గురు పిల్లలను పోషించుకుం టున్నాడు. సొంతంగా వ్యవసాయం చేయాలనే ఆలోచనతో నాలుగేళ్ల క్రితం ఎనిమిదెకరాలు కౌలుకు తీసుకొని పత్తి పంట సాగుచేస్తున్నాడు. ప్రకృతి వైపరీత్యాలు, తెగుళ్లతో పత్తి దిగుబడి సరిగా రాలేదు. దీంతో నాలుగేళ్ల కాలంలో సుమారు రూ.10లక్షల అప్పులయ్యాయి. వాటిని ఎలా తీర్చాలంటూ మనస్తాపానికి గురైన చంద్రు ఈనెల 8న ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగాడు. ఆలస్యంగా ఇంటికి చేరుకున్న కుటుంబ సభ్యులు అస్వస్థతకు గురైన చంద్రును వరంగల్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. చికిత్స అందిస్తున్న క్రమంలోనే అతడు బుధవారం మృతి చెందాడు. భార్య సరిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

మునిసిపల్ సర్వసభ్య సమావేశం వాయిదా

భూపాలపల్లిటౌన్, జూన్ 12: భూపాలపల్లి మునిసిపల్ సర్వసభ్య సమావేశం వాయిదా పడింది. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు చైర్‌పర్సన్ సెగ్గం రాణి సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. అటవీశాఖ అధికారి, ట్రాన్స్‌కో ఏఈ, మిషన్‌భగీరథ ఏఈ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు హాజర య్యారు. ఇంకా పలు శాఖల అధికారులు గైర్హాజరు కావడంతో ముఖ్యమైన అంశాలపై చర్చించే వీలులేక సమావేశాన్ని తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు మునిసిపల్ కమిషనర్ రాజేశ్వర్ తెలిపారు.

'డబుల్' లబ్ధిదారుల ఆందోళన

- ఇళ్లు కేటాయించి.. అప్పజెప్పలేదంటూ నిరసన
- భూపాలపల్లి జిల్లా కేంద్రం భాస్కర్‌గడ్డలో కలకలం



'డబుల్' ఇళ్ల సముదాయం వద్ద నిరసన తెలుపుతున్న లబ్ధిదారులు

భూపాలపల్లిటౌన్, జూన్ 12: గత ప్రభుత్వం తమను అర్హులుగా గుర్తించి పట్టాలు ఇచ్చిందని, బ్లాక్ నంబరు కూడా కేటాయించిందని, అయినా ఇప్పటివరకు తమకు ఇళ్లు అప్పగించలేదంటూ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని భాస్కర్‌గడ్డ డబుల్ బెడ్‌రూం ఇళ్ల లబ్ధిదారులు బుధవారం ఆందోళనకు దిగారు. తమకు కేటాయించిన ఇళ్లకు ఎవరికి వారు తాళాలు వేసుకుని ఆక్రమించుకున్నారు. భూపాలపల్లి పట్టణంలోని భాస్కర్‌గడ్డ వద్ద గత ప్రభుత్వం 416 డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మించింది. అసెంబ్లీ ఎన్నికలకు ముందు అధి కారులు లబ్ధిదారులను ఎంపిక చేసి పట్టాలు కూడా జారీ చేశారు. ఇళ్లు మాత్రం అప్పగించలేదు. దీంతో లబ్ధిదారుల్లో 40 మంది బుధవారం మునిసిపల్ కార్యాలయానికి చేరుకొని ఆందోళనకు దిగారు. తమ గోడును అధికారులకు, కౌన్సిలర్లకు విన్నవించారు. అధికా రుల నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో నేరుగా డబుల్ బెడ్‌రూం ఇళ్ల వద్దకు వెళ్లి నిరసన చేపట్టారు. తమకు కేటాయించిన ఇళ్లకు తాళాలు వేసుకున్నారు. అక్కడికి చేరుకున్న మునిసిపల్ అధికారులు లబ్ధిదారులతో మాట్లాడారు.

ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని నచ్చచెప్పడంతో వారు ఆందోళనను విరమించారు.



తమకు కేటాయించిన ఇంటికి తాళం వేసుకుంటున్న లబ్ధిదారుడు

Economy Classified Display

COLOUR CLASSIFIED DISPLAY

ఆంధ్రజ్యోతి లో ప్రకటన ఇవ్వండి - అధిక ప్రచారం పొందండి

బ్లాక్ & వైట్ స్క్వేర్ సెం.మీ. Rs.170/-

ప్రతి మంగళ వారం & శుక్ర వారం మాత్రమే కలర్ స్క్వేర్ సెం.మీ. Rs. 220/-

సింగిల్ మరియు డబుల్ కాలమ్స్ మాత్రమే...

వివరాలకు సంప్రదించగలరు

హన్మకొండ : 9985411677, 9985411676,

వరంగల్ : 9985406150, 9985408173

జనగామ : 9866431354, మహబూబాబాద్ : 9985418040

తొర్రూరు : 9985408003 జయశంకర్ : 9985401232

ఈనెల 15న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00

సంధ్య 70 - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 8.00am
సుదర్శన్ 35 - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 8.00am
శాంతి 70 - నారాయణగూడ 9.00am
మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.30,2.30,6.30,9.30

మల్లికార్జున - కూకట్‌పల్లి 8.00am	భ్రమరాంబ - కూకట్‌పల్లి 8.00am
BR హైటెక్ - మాదాపూర్ 8.00am	లక్ష్మి క.మం 70ఎంఎం ఎ/సి - అల్వాల్
సాయిరాం - మల్కాజ్‌గిరి 8.00am	భుజంగ 70 - జీడిమెట్ల 8.00am
శ్రీరాములు - మూసాపేట 8.00am	శ్రీప్రేమ 70 - తుక్కుగూడ 11.00,9.00

రేపే బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ
11.00,2.00,6.00,9.00
మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.30,2.30,6.30,9.30

PVR ఫోరంమాల్ - కూకట్‌పల్లి 10.40am	ఎంజేఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.50pm
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.40pm	INOX జీవీఎస్ఎమ్ - మదీనాగూడ 4.35pm
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 10.45am	INOX నెక్లెస్ సత్య - కావాడిగూడ 10.40pm
PVR ఎస్‌ఐనోమ - మల్లాపూర్ 4.20pm	మిరాజ్ సినిమాస్ - బాలానగర్ 4.30pm
లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్ 11.30am	జె.పి.సినిమాస్ - చందానగర్ 1.00pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.45pm	

విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ | మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట

SHRAY MOTION PICTURES THRO PARAMJYOTHI FILMS

రేపే బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 6.15,9.45

శ్రీలక్ష్మి కళామందిర్ 70 - అల్వాల్ 11.30,2.30,6.00,9.00	శ్రీప్రేమ 70ఎంఎం - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ 70 ఎంఎం - ఆలియాబాద్ 11.00,2.00,6.00,9.00	వెంకటేశ్వర 70ఎంఎం - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00

INOX జీవీఎస్ఎమ్ - మదీనగూడ 1.45pm
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 5.30pm

లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్ | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ | ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్

ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
PVR గలేరియా - పంజాగుట్ట	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్

SANTOSH ENTERTAINMENTS 9553374555 / 8121666662

కిట్స్ అధ్యాపకుడికి డాక్టరేట్



హసన్‌పర్తి, జూన్ 12: ఎర్రగట్టుగుట్ట వద్ద గల కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో సీఎస్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న నలిగంటి సంతోష్‌కుమార్‌కు విశాఖపట్నం గీతం యూనివర్సిటీ పీహెచ్‌డీని ప్రదానం చేసినట్లు ప్రిన్సిపాల్ కె.అశోక్‌రెడ్డి బుధవారం తెలిపారు. 'బ్లడ్ వేసెల్ సెగ్మెంటేషన్ ఫ్రమ్ డయాబెటిక్ రెటినోపతి ఫండస్ ఇమేజెస్ యూజింగ్ సింగులర్ వాల్యూ డికపోజిషన్ అండ్ మాక్సిమమ్ ప్రిన్సిపల్ కర్వేచర్' అనే అంశంపై పరిశోధనలు సమర్పించినందుకు గాను పీహెచ్‌డీ వచ్చినట్లు పేర్కొన్నారు. సంతోష్‌కుమార్‌కు పీహెచ్‌డీ రావడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ అశోక్‌రెడ్డి, ఛైర్మన్ కెప్టెన్ లక్ష్మికాంతరావు, కోశాధికారి నారాయణరెడ్డి, తోటి అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

రేపే బ్రహ్మాండమైన విడుదల


యూత్ జనరేషన్ కు సరికొత్త కంటెంట్
ఇది పక్కా మీ సినిమా



లక్ష్మీకళ సినిప్లెడ్ - మూసాపేట్ | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఏషియన్ సినీ ప్లానెట్ - కొంపల్లి | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి

AAVISHKAR MOVIES CREATIONS 7330891221


SUPER HIT నేడే చూడండి



PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.50pm	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 2.35pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 4.25pm	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.55am
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 11.30am	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.35pm
PVR గలేరియా - పంజాగుట్ట 7.10pm	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.45am
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 11.10am	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.30pm
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 11.20am	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.45am
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 11.10am	సినిమాస్ - బాలానగర్ 11.00am
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 2.00pm	సినిమాస్ - చందానగర్ 11.00am
INOX జీవీఎస్ఎమ్ - మదీనగూడ 4.35pm	లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్ 10.20am
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 2.20pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 1.35pm
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 1.35pm	

GLOBAL CINEMAS RELEASE

రేపే బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

మల్లికార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30	రామకృష్ణ 70ఎంఎం - అబిడ్స్ 11.00,2.00,6.00,9.00	శ్రీదేవి 70 - చిలకలగూడ 11.15,2.30,6.00,9.15	శ్రీరమణ 35 - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00	విజేత 70 - బోరబండ 11.00,2.00,6.00,9.00
రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15	తాట్కూరి 70 - ఇసిఐఎల్ 11.00,2.00,6.00,9.00	సుష్మ 70ఎంఎం - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15	సాయిరంగ 70 - మియాపూర్ 2.00,9.00	స్వప్న 70ఎంఎం - కాటేదాన్ 11.15,6.00
జగదాంబ 70 - ఘట్‌కేసర్ 11.30,6.30	జ్యోతి 70ఎంఎం - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00	రంగ 70ఎంఎం - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00	గోకుల్ 70ఎంఎం - ఎర్రగడ్డ 11.15,2.30,6.15,9.30	సూపర్ 70 - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,2.00,6.00,9.00	వైజయంతి 70ఎంఎం - నాచారం 11.00,6.00	సాయిరాం 70 - మల్కాజ్‌గిరి 2.30,9.45	అలంకార్ 70 - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00	సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 2.30,9.15
శివశక్తి 70ఎంఎం - కాప్రా 11.30,6.30	రాజ్యలక్ష్మి 70 - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00	శ్రీసాయిపూజ 70 - సూరారం 11.00,2.00,6.00,9.00	BR హైటెక్ 70 - మాదాపూర్ 11.00,6.00	సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00

ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి 10.30,1.20,7.15,10.20	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.35,7.30,10.30	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 1.50,7.40	టివోలి - సికింద్రాబాద్ 4.50,10.30
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.15,4.15,10.15	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.45,4.35,7.25,10.20	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 1.40,4.50,7.20	లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్ 11.15,2.15,6.00,9.15
సినీ ప్లానెట్ - కొంపల్లి 4.40,10.15	ఏషియన్ రాధిక - కాప్రా 1.40,7.30	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.00,9.15	జె.పి.సినిమాస్ - చందానగర్ 1.35,4.30,7.45,10.45

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

రేపే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

అర్జున్ 70ఎంఎం - కూకట్‌పల్లి	శ్రీరాములు 70 - మూసాపేట్	జగదాంబ 70 - ఘట్‌కేసర్	శ్రీరమణ 70 ఎ/సి - అంబర్‌పేట	తాట్కూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్
రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్	సంగీత 70 - ఆర్.సి.పురం	శ్రీ సాయిరాం 70 - మల్కాజ్‌గిరి	సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం	భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్	శివశక్తి 70ఎంఎం - కాప్రా	విజేత 70 ఎ/సి - బోరబండ	సంపూర్ణ 70ఎంఎం - వనస్థలిపురం	సాయిరంగ 70 ఎ/సి - మియాపూర్
రామకృష్ణ 70ఎంఎం - అబిడ్స్	ఈశ్వర్ 70 - అత్తాపూర్	సూపర్ 70 ఎ/సి - బాలాపూర్	శ్రీకృష్ణ 70ఎంఎం ఎ/సి - ఉప్పల్	BR హైటెక్ - మాదాపూర్

MYTHRI MOVIE DISTRIBUTORS LLP



సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

కోణార్క్ 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్	ఇంద్ర నాగేంద్ర కాంప్లెక్స్ - కర్మన్‌ఘాట్	మహాలక్ష్మి 70ఎంఎం - కొత్తపేట	శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్
వెంకటరమణపద్మావతి 70 - కాచిగూడ	తాట్కూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్	రంగ 70ఎంఎం - జీడిమెట్ల	విజేత 70 ఎ/సి - బోరబండ
తారాకరామ 70ఎంఎం - కాచిగూడ	లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్	సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్	స్వప్న 35 ఎ/సి - కాటేదాన్
భ్రమరాంబ 70ఎంఎం - కూకట్‌పల్లి	శ్రీరాములు 70 - మూసాపేట	సంగీత 70 - ఆర్.సి.పురం	శ్రీ రమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

19న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాబ్ మేళా

వరంగల్ ఎడ్యుకేషన్, జూన్ 12: హనుమకొండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈనెల 19న నిర్వహిస్తున్న జాబ్ మేళాను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని డీఐఈవో ఎ.గోపాల్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. హెచ్‌సీఎల్ టెక్‌బీ ప్రోగ్రాం కోసం సీఈసీ, హెచ్ఈసీ, వొకేషనల్ కంప్యూటర్స్ కోర్సుల్లో 75 శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను ఈ జాబ్ మేళాలో డీపీవో రోల్ కోసం ఎంపిక చేసుకోనున్నట్లు ఆయన పేర్కొన్నారు. 2023, 2024 విద్యా సంవత్సరాల్లో కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులు హాజరుకావచ్చునని తెలిపారు. మరిన్ని వివరాలకు 7569177071 ఫోన్ నెంబర్‌లో సంప్రదించాలని ఆయన సూచించారు.

కేజీబీవీల్లో సరుకుల సరఫరాకు టెండర్ల ఆహ్వానం

వరంగల్ ఎడ్యుకేషన్, జూన్ 12: జిల్లాలోని 9 కేజీబీవీలు, 3 మోడల్ స్కూళ్లు, ఒక్క అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో వివిధ సరుకులు సరఫరా చేసేందుకు ఆసక్తిగల వారి నుంచి టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు డీఈవో అబ్దుల్ హై బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. సరుకులు, పండ్లు, కూరగాయలు, గుడ్లు, చికెన్, మటన్ తదితర వస్తువులు సరఫరా చేసేందుకు సీల్డ్ టెండర్లు దాఖల చేయాలని తెలిపారు. ఆసక్తి గల వారు కలెక్టర్ పేరున తీసిన రూ.500 డీడీ చెల్లించి టెండర్ ఫారాలు తీసుకొని ఈనెల 21 మధ్యాహ్నం 3 గంటల వరకు డీఈవో కార్యాలయంలోని టెండర్ బాక్స్‌లో వేయాలని కోరారు. వేర్వేరు వస్తువులకు వేర్వేరు టెండర్లు దఖాలు చేయాలని తెలిపారు.





ఎంబీబీఎస్ కౌన్సెలింగ్ ఆలస్యం?

నీట్-2024పై రగడే కారణం!.. తెలంగాణలో 56 కాలేజీల్లో 8,515 ఎంబీబీఎస్ సీట్లు

హైదరాబాద్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : వైద్య విద్యకు సంబంధించి ఎంబీబీఎస్ ప్రవేశాల ప్రక్రియ ఈ ఏడాది ఆలస్యమయ్యే అవకాశం కనిపిస్తోంది. నీట్-2024పై దేశ వ్యాప్తంగా జరుగుతున్న రగడే ఇందుకు కారణం. నీట్ మార్కులపై ఇప్పటికే సుప్రీం కోర్టులో కేసు నడుస్తోంది. నీట్-2024ను రద్దు చేసి మళ్లీ నిర్వహించాలన్న పిల్‌ను కోర్టు తోసిపుచ్చింది. కానీ, నీట్ విషయంలో మరిన్ని కేసులు పడే అవకాశం ఉందని, విషయం అంత త్వరగా తేలేట్లుగా కనిపించడం లేదని జాతీయ వైద్య విద్య కమిషన్(ఎన్ఎంసీ) అధికారులు రాష్ట్ర వైద్య విద్య ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చినట్టు తెలిసింది. మరోవక్క, దేశ వ్యాప్తంగా ఉన్న మెడికల్ కాలేజీలు, వాటిలోని సీట్ల వివరాలను ఎన్ఎంసీ తన వెబ్‌సైట్‌లో పెట్టింది. విద్యార్థులు ఆయా కళాశాలల్లోనే చేరాలనే పేర్కొంది. ఎన్ఎంసీ వెబ్‌సైట్ ప్రకారం ప్రభుత్వ, ప్రైవేటు కలిపి తెలంగాణలో 56 వైద్య కళాశాలలు ఉన్నాయి. ఆయా కళాశాలల్లో మొత్తం 8,515 ఎంబీబీఎస్ సీట్లు ఉన్నాయి.

కొత్త కాలేజీల సంగతేంటో?

రాష్ట్రం ప్రభుత్వం దరఖాస్తు చేసిన కొత్త వైద్య కళాశాలల అనుమతిపై ఎన్ఎంసీ ఏటూ తేల్చడం లేదు. అనుమతి ఇస్తారో ? ఇవ్వరో కూడా స్పష్టత ఇవ్వడం లేదు. దీంతో కొత్త కళాశాలల్లో ఈ ఏడాది విద్యార్థులకు ప్రవేశాలు కల్పించడం అనుమానంగానే ఉంది. గద్వాల, వరంగల్(నర్సంపేట్), యాదాద్రి, మేడ్చల్ (కుత్బుల్లాపూర్), నారాయణపేట్, ములుగు, మెదక్, రంగారెడ్డి(మహేశ్వరం) జిల్లాల్లో వైద్య కళాశాలల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం గతేడాది ఆగస్టు- సెప్టెంబరులో ఎన్ఎంసీకి దరఖాస్తు చేసింది. ఆయా కళాశాలలను వర్చువల్‌గా, స్వయంగా తనిఖీ చేసిన ఎన్ఎంసీ బృందాలు పలు లోపాలను ఎత్తి చూపి వాటిని సరిచేసుకోవాలని సూచించాయి. ఆ మేరకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ లోపాలను సవరించింది. అయితే వైద్య కళాశాలలకు లెటర్ ఆఫ్ పర్మిషన్(ఎల్ఓపీ) ఇచ్చేముందు ఎన్ఎంసీ బృందాలు మరోమారు తనిఖీ చేస్తాయి. మరికొద్ది రోజుల్లో ప్రవేశాల ప్రక్రియ ప్రారంభం కానుండగా, ఎన్ఎంసీ బృందాలు ఇప్పటిదాకా మళ్లీ తనిఖీలకు రాలేదు. నిజానికి, తాము ఎత్తిచూపిన లోపాలను సరి చేసుకున్నట్టు చూపించిన తర్వాత వాటికి సంతృప్తి చెందితేనే ఎన్ఎంసీ అనుమతి ఇస్తుంది. ఒకవేళ అనుమతి ఇవ్వకపోతే ప్రభుత్వం అప్పీలు చేసుకునే వీలుంటుంది. ప్రభుత్వ కళాశాల కాబట్టి సర్కారే గ్యారంటీగా ఉండి లోపాలను సవరించుకుంటామని లిఖితపూర్వక హామీనిస్తుంది. దాంతో ఎన్ఎంసీ అనుమతి మంజూరు చేస్తుంది. ఈ వ్యవహారానికి 20-30 రోజుల సమయం పడుతుంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఇది సాధ్యమయ్యేలా కనిపించడం లేదు. దీంతో త్వరగా అనుమతులు ఇవ్వాలని కోరుతూ వైద్యవిద్య సంచాలకులు ఎన్ఎంసీకు విజ్ఞప్తి చేశారు. ఇందుకు ఎన్ఎంసీ ఎలా స్పందిస్తుందో చూడాల్సి ఉంది. మరోపక్క, అనుమతుల విషయమై కొన్ని వైద్య కళాశాలల యాజమాన్యాలు ఇప్పటికే కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రిని కలిసి చర్చినట్టు సమాచారం.

గ్రూప్-1 మెయిన్స్ 7 రోజులు

(మొదటిపేజీ తరువాయి)

మీడియంలోనే రాయాల్సి ఉంటుంది. దరఖాస్తు చేసుకున్న సమయంలోనే ఏ మీడియంలో రాసేదీ తెలపాల్సి ఉంటుంది. ఒక పరీక్ష తెలుగులో, మరో పేపర్‌ను ఇంగ్లిష్‌లో రాయడానికి వీల్లేదు. అలా వేర్వేరు మాధ్యమాల్లో రాసినవారి పేపర్లను పరిగణనలోకి తీసుకోరు. రాష్ట్రంలో సుమారు 563 గ్రూపు-1 పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. అందులో భాగంగా ఈ నెల 9వ తేదీన నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్ష ఫలితాలను త్వరలోనే ప్రకటించనున్నారు. అందులో ఉత్తీర్ణులైనవారిని.. ఒక్కో పోస్టుకు 50 మంది అభ్యర్థుల చొప్పున మెయిన్ పరీక్షకు ఎంపిక చేయనున్నారు. మెయిన్స్‌లో ప్రతిభ కనబరిచే అభ్యర్థులను పోస్టులకు ఎంపిక చేస్తారు. ఈ నియామకాల్లో ఏలాంటి ఇంటర్వ్యూలూ ఉండవు. మెయిన్ పరీక్షలకు సంబంధించిన వివరాలను కమిషన్ అధికారులు బుధవారం వెల్లడించారు. ఆ వివరాల ప్రకారం..

- పరీక్షల తొలిరోజు అయిన అక్టోబరు 21న క్వాలిఫైయింగ్ టెస్ట్ (జనరల్ ఇంగ్లిష్ పరీక్ష) నిర్వహించనున్నారు. అనంతరం ఇతర పేపర్ల పరీక్షలను నిర్వహిస్తారు. క్వాలిఫైయింగ్ టెస్ట్ కాకుండా మెయిన్స్‌లో మొత్తం 6 పేపర్లకు పరీక్షలను నిర్వహిస్తున్నారు.
- పరీక్షలన్నీ హైదరాబాద్, దాని చుట్టు పక్కల హెచ్ఎండీఏ పరిధిలోనే జరుగుతాయి.
- ప్రతిపేపర్‌లోనూ 150 మార్కులకు ప్రశ్నలుంటాయి.
- అభ్యర్థులు అన్ని పేపర్లూ రాయాల్సి ఉంటుంది. ఏ ఒక్క పరీక్షకు గైర్హాజరైనా ఆ అభ్యర్థులు రాసిన ఇతర పేపర్లను పరిగణనలోకి తీసుకోరు.
- క్వాలిఫయింగ్ పరీక్షను 10వ తరగతి ప్రమాణాలతో నిర్వహిస్తారు. ఇతర పేపర్ల పరీక్షలకు సంబంధించిన సిలబస్‌ను ఇప్పటికే ప్రకటించారు.

ఇదీ షెడ్యూలు

తేదీ	పేపర్
అక్టోబరు 21	జనరల్ ఇంగ్లిష్
అక్టోబరు 22	జనరల్ ఎస్సే (పేపర్-1)
అక్టోబరు 23	చరిత్ర, కల్చర్ అండ్ జాగ్రఫీ (పేపర్-2)
అక్టోబరు 24	ఇండియన్ సొసైటీ, రాజ్యాంగం-గవర్నెన్స్ (పేపర్-3)
అక్టోబరు 25	ఎకానమీ అండ్ డెవలప్‌మెంట్ (పేపర్-4)
అక్టోబరు 26	సైన్స్ అండ్ టెక్నాలజీ అండ్ డేటా ఇంటర్‌ప్రిటేషన్ (పేపర్-5)
అక్టోబరు 27	తెలంగాణ మూమెంట్ అండ్ స్టేట్ ఫార్మేషన్ (పేపర్-6)

గ్రూప్-1 ప్రిలిమినరీ కీ విడుదల

ఈ నెల 9వ తేదీన నిర్వహించిన గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష కీని విడుదల చేశారు. గురువారం (13వ తేదీ) నుంచి 17వ తేదీ మధ్య ఈ కీ కమిషన్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటుంది. కీపై అభ్యంతరాలుంటే.. 17వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు తెలపాల్సిందిగా అభ్యర్థులకు అధికారులు సూచించారు.

నేడు లాసెట్ ఫలితాల విడుదల

హైదరాబాద్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): లాసెట్ ఫలితాలను ఈ నెల 13వ తేదీన విడుదల చేయాలని అధికారులు నిర్ణయించారు. గురువారం సాయంత్రం 3.30 గంటలకు రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి ఈ ఫలితాలను ప్రకటించనున్నారు.

నేటి నుంచి రెండోదశ దోస్త్

డిగ్రీలో ప్రవేశాలకు సంబంధించి 13వ తేదీ నుంచి రెండో దశ దోస్త్ కౌన్సెలింగ్ ప్రక్రియ మొదలు కానుంది. మొదటి దశలో సీట్లు పొందిన అభ్యర్థులు ఆయా కాలేజీల్లో సెల్ఫ్ రిపోర్టింగ్ గడువు 15వ తేదీలో ముగియనుంది. 14,15వ తేదీల్లో అభ్యర్థులు తమ వెబ్‌ఆప్షన్లను నమోదు చేసుకోవాల్సి ఉంటుంది.

ఔటర్.. బంగారు బాతే!

వాహనాల రద్దీతో నెల నెలా పెరుగుతున్న ఆదాయం

- ఏప్రిల్‌లో రూ.60 కోట్లు..
- మే నెలలో 62.7 కోట్ల రాబడి



హైదరాబాద్ సిటీ, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): ఔటర్ రింగ్ రోడ్డు.. ఆదాయ పరంగా బంగారు బాతు అన్నది స్పష్టమవుతోంది. ఔటర్‌పై రోజు రోజుకూ పెరుగుతున్న వాహనాల రద్దీతో ఆదాయం భారీగా పెరుగుతోంది. ప్రతి నెలా హెచ్ఎండీఏ అధికారులు ఊహించని స్థాయిలో రాబడి వస్తోంది. ఔటర్ రింగ్ రోడ్డును లీజుకు ఇచ్చే సందర్భంలో ఓ ప్రైవేటు ఏజెన్సీ మదింపు చేసిన ఆదాయ అంచనాలన్నీ తలకిందులవుతున్నాయి. అప్పుడు.. ఏడాదికి 2శాతం నుంచి 3శాతం వరకు ఆదాయం పెరుగుతుందని అంచనాలు వేయగా, ప్రస్తుతం ఒక్కో నెలకే 4శాతానికి పైగా పెరుగుతోంది. టోల్ చార్జీలు పెంచకముందే ఆదాయం ఈ స్థాయిలో పెరుగుతుండడంతో.. చార్జీల పెంపుతో మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. దీంతో ఔటర్ ఆదాయంపై అప్పట్లో 'ఆంధ్రజ్యోతి' ప్రచురించిన కథనాలు అక్షరసత్యాలు అని నిరూపితమవుతున్నాయి. గతేడాది ఔటర్ రింగ్ రోడ్డును హెచ్ఎండీఏ గత ప్రభుత్వ ఆదేశాల మేరకు ఓ ప్రైవేటు సంస్థకు కట్టబెట్టిన విషయం తెలిసిందే. దీంతో ఏటేటా భారీ ఆదాయాన్ని సమకూర్చే ఔటర్‌ను చాలా తక్కువ బిడ్‌కు 30 ఏళ్లకు లీజుకివ్వడాన్ని ప్రస్తావిస్తూ.. 'రాసిచ్చేశారు' అనే శీర్షికన 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం ప్రచురించింది. దీంతోపాటు ఔటర్‌పై ఏటా పెరిగే ఆదాయ, వ్యయాలను అంచనా వేసి చూపిస్తూ.. రాష్ట్రానికి బంగారు బాతు లాంటి ఔటర్‌ను ప్రైవేటుపరం చేయడాన్ని పేర్కొంటూ 'బంగారు బాతు.. బలి' అనే శీర్షికతో కథనం ప్రచురించింది. ఈ కథనాలు రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారడంతోపాటు అప్పటి ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాయి. విపక్షాలకు అస్త్రంగా మారాయి. ఆ కథనాలన్నీ ఇప్పుడు అక్షరసత్యాలుగా నిరూపితమవుతున్నాయి.

టోల్ చార్జీల పెంపుతో సంబంధం లేకుండానే

ఔటర్‌ను ప్రైవేటు సంస్థకు అప్పగించిన సందర్భంలో ఆదాయాన్ని మదింపు చేసిన ఏజెన్సీ.. ఏటా 2శాతం నుంచి 3శాతానికి అటు, ఇటుగా రాబడి పెరుగుతుందని అంచనాలు వేసింది. ముఖ్యంగా హోల్‌సేల్ ప్రైస్ ఇండెక్స్ (డబ్ల్యూపీఐ) ప్రకారం ఏటా టోల్ చార్జీల్లో చోటుచేసుకునే 4శాతం నుంచి 5శాతం పెంపుదల మేరకే ఆదాయం పెరుగుతుందని ఆ ఏజెన్సీ తేల్చింది. సాధారణంగా ఏప్రిల్ నుంచి కొత్తగా అందుబాటులోకి వచ్చే టోల్ చార్జీలతో ఆ ఆర్థిక సంవత్సరానికి ఆదాయం పెరుగుతుందని హెచ్ఎండీఏ అధికారులు కూడా అంచనాలు వేశారు. కానీ, ప్రస్తుతం టోల్ చార్జీలు పెంచకుండానే ప్రతి నెలా ఆదాయం పెరుగుతోంది. ఈ ఏడాది ఏప్రిల్‌లో రూ.60.2 కోట్ల ఆదాయం రాగా, మే నెలలో రూ.62.7 కోట్లు వచ్చింది. అంటే దాదాపు రూ.2.5 కోట్లు పెరిగింది. ఒక్క నెలకే 4.2 శాతం పెరుగుదల నమోదైంది. ఈ పెరుగుదల గతేడాది నుంచి కొనసాగుతోంది. ఔటర్‌పై రోజు రోజుకూ వాహనాల రద్దీ పెరుగుతుండడంతో ఆ మేరకు ఆదాయం పెరుగుతోంది. కాగా, డబ్ల్యూపీఐ ప్రకారం 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఔటర్ రింగ్ రోడ్డుపై టోల్ చార్జీలు ఏప్రిల్ 1 నుంచే పెరగాలి. కానీ, సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వీటిని పెంచకుండా నిలిపివేశారు. ప్రస్తుతం ఎన్నికల ప్రక్రియ ముగియడంతో టోల్ చార్జీలు పెంచుకోవడానికి అవకాశం కల్పించారు. దాంతో ఈ చార్జీలు 4శాతం నుంచి 5శాతం మేర పెరిగాయి. ఇందుకు అనుగుణంగా ఆదాయం పెరుగుతుందని, వాహనాల రద్దీ ద్వారా వచ్చే ఆదాయం అదనంగా ఉంటుందని హెచ్ఎండీఏ- హెచ్‌జీసీఎల్‌కు చెందిన ఓ అధికారి తెలిపారు.

రెసిడెన్షియల్ కోసం అద్దె భవనం కావాలి

వరంగల్ ఎడ్యుకేషన్, జూన్ 12: సాంఘిక సంక్షేమ పాఠశాల, కళాశాల కోసం ములుగు జిల్లా పరిధిలో అద్దె భవనం కావాలని ఆర్‌సీవో ఎస్.విద్యారాణి బుధవారం ఒక ప్రకటనలో కోరారు. బాలురు, బాలికల పాఠశాల/కళాశాల నిర్వహణ కోసం 16 తరగతి గదులు, డైనింగ్ హాల్, ల్యాబ్‌లు ఏర్పాటు చేసుకునేందుకు వీలుగా గదులు, అన్ని వసతులున్న భవనం కావాలని ఆమె కోరారు. ఆసక్తి ఉండి, భవనం ఉన్న వారు 7995010600/7995010599 నెంబర్లలో సంప్రదించాలని ఆమె కోరారు.

నిజామాబాద్‌కు 12 డీలక్స్ సర్వీసులు

బాలసముద్రం, జూన్ 12: వరంగల్ నుంచి నిజామాబాద్‌కు 12 డీలక్స్ బస్సు సర్వీస్‌లను గురువారం నుంచి నడుపుతున్నట్లు వరంగల్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ జాస్తి శ్రీలత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆర్టీసీ మేనేజర్ శ్రీలత ప్రయాణీకులకు మెరుగైన సౌకర్యం కోసం అదనంగా 12 డీలక్స్ బస్సులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వరంగల్ నుంచి ఉదయం 4.15 గంటలకు, రాత్రి 11 గంటల వరకు ప్రతీ అరగంటకు ఒక డీలక్స్ బస్సు నడుపుతున్నట్లు తెలిపారు. ఈ సౌకర్యాన్ని ప్రయాణికులు వినియోగించుకోవాలని ఆమె ప్రకటనలో కోరారు. వరంగల్ నుంచి నిజామాబాద్‌కు ఒకరికి రూ. 350, హనుమకొండ నుంచి నిజామాబాద్‌కు రూ.340, కరీంనగర్ నుంచి నిజామాబాద్‌కు రూ. 230, హనుమకొండ నుంచి కరీంనగర్‌కు రూ 120 టికెట్ ధర తీసుకోనున్నట్లు శ్రీలత తెలిపారు.

అధికారం ఎవరికీ శాశ్వతం కాదు..

● అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ ● మడికొండలో ఎంపీ కడియం కావ్య ఆత్మీయ సన్మాన సభ



మడికొండలో జరిగిన అభినందన సభలో అభివాదం చేస్తున్న కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు

మడికొండ, జూన్ 12: అధికారం అలంకారం మాత్రమేనని, అది శాశ్వతం కాదని అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. మడికొండలోని సత్యసాయి కన్వెన్షన్ హాల్‌లో బుధవారం స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే కడియం శ్రీహరి అధ్యక్షతన నిర్వహించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ఆత్మీయ పరిచయ, సన్మాన సభలో మంత్రి సురేఖ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.

గత ప్రభుత్వ హయాంలో వారు చేసిన అవినీతి, అక్రమాలే వారి ఓటమికి కారణాలయ్యాయని, అలాంటి పరిస్థితి మనం తెచ్చుకోకూడదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు.. ఇందిరమ్మ కమిటీల ఆధ్వర్యంలో నిష్పక్షపాతంగా, అవినీతిరహితంగా ఒక్క రూపాయి ఆశించకుండా నిరుపేదల ఇంటికి చేరే విధంగా నాయకులు, కార్యకర్తలు పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆ విధంగా పనిచేస్తేనే రాబోయే ఎన్నికల్లో ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరిస్తారన్నారు. అధికారం ఉంది కదా అని అహంకారం చూపిస్తే బీఆర్ఎస్ పార్టీని బొందపెట్టినట్టే మన ప్రభుత్వాన్ని సైతం ప్రజలు తిరస్కరిస్తారని హితవు పలికారు. తనకు కూతురులాంటి డాక్టర్ కడియం కావ్య.. తండ్రిని మించిన నాయకురాలిగా ఎదిగి మచ్చ లేని తన తండ్రి పేరును నిలబెట్టాలన్నారు. వరంగల్ లోక్‌సభ సెగ్మెంట్‌లోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో అభివృద్ధికి నిధులు కేటాయించాలన్నారు. అలాగే పార్లమెంట్‌లో సమస్యలపై ఎలా గళం ఎత్తాలన్నారు. అనంతరం ఎంపీ డాక్టర్ కావ్య మాట్లాడుతూ.. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం పార్లమెంట్‌లో గళం ఎత్తుతానని అన్నారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కలిసి కట్టుగా ఉంటే రానున్న మరో పదిహేనేళ్ల రాష్ట్రంలో అధికారంలో ఉంటుందన్నారు. వరంగల్ లోక్‌సభ పరిధిలోని ఏడు నియోజకవర్గాలకు అన్నింటికీ సమ ప్రాధాన్యం ఇచ్చి నిధులు అందజేస్తానని తెలిపారు. అలాగే తనకు రాజకీయ జీవితం ఇచ్చిన తన తండ్రికి మచ్చరాకుండా మంచిపేరు తీసుకు వచ్చేలా పనిచేస్తానని తెలిపారు.

స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. పాత, కొత్త అనే తేడాలేకుండా పనితరును, అభిమానాన్ని బట్టి అందరికీ అవకాశాలు లభిస్తాయన్నారు. రాజకీయాల్లో మర్యాద, నిజాయితీలే కాపాడుతాయన్నారు. తన మాట తీరు చాలామందికి బాధ కలిగించిదని, అర్థం చేసుకున్న తర్వాత వారే స్వీకరిస్తున్నారన్నారు. నాయకులు అవినీతి, అక్రమాలకు పాల్పడితే కార్యకర్తలే గౌరవించరన్నారు. ప్రస్తుత రాజకీయాల్లో డబ్బు పంచడం, పథకాలు అమ్ముకోవడం సర్వసాధారణమైందని, తాను మాత్రం ఏ పనిచేసినా ఎవరి వద్ద నుంచి కూడా ఒక్క పైసా అడగనన్నారు. ఎవరైనా తన పేరుతో డబ్బులు అడిగితే వారిపై చర్యలు తీసుకుంటానన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గాన్ని అవినీతి రహిత నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానన్నారు. కిందిస్థాయి నాయకులు సైతం భూ వివాదాలు, భూ కబ్జాలు, అక్రమాలకు పాల్పడే వారికి వంతపాడకూడదని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో అనేక సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలు ఉన్నాయని, వాటిపై దృష్టి పెట్టి అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో ఎవరైనా గ్రూపు రాజకీయాలకు పాల్పడితే తోకలు కత్తిరిస్తామని కడియం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కేఆర్ నాగరాజు, రేవూరి ప్రకాష్‌రెడ్డి, గండ్ర సత్యనారాయణరావు, మేయర్ గుండు సుధారాణి, కాంగ్రెస్ పార్టీ స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఇందిర, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంతకుముందు స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు జాతీయ రహదారి నుంచి కావ్యను, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని వాహనంలో కన్వెన్షన్ హాల్‌కు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా దారిపొడవునా పూల వర్షం కురిపించారు. టపాసుల మోతతో ఆ ప్రాంతం దద్దరిల్లింది. బంజారా, లంబాడా మహిళలు తమ సంస్కృతీ సంప్రదాయ దుస్తులు ధరించి బంజారా నృత్యం చేస్తూ కావ్య, శ్రీహరికి ఘన స్వాగతం పలికారు. అనంతరం పార్టీ శ్రేణుల గజమాలతో కావ్యను, శ్రీహరిని ఘనంగా సత్కరించారు.



తేనెటీగల దాడితో మృతదేహాన్ని వదిలి పరిగెత్తారు..

పలువురికి తీవ్రగాయాలు, ఆస్పత్రికి తరలింపు



కొత్తగూడ మండలం ఎంచగూడెంలో వీరస్వామి మృతదేహాన్ని వదిలి వెళ్తున్న బంధువులు, గ్రామస్థులు, రోడ్డుపై వీరస్వామి మృతదేహం

కొత్తగూడ, జూన్ 12 : ఓ వ్యక్తి అంతిమయాత్ర నిర్వహిస్తున్న క్రమంలో తేనెటీగలు దాడిచేయగా.. వారంతా మృతదేహాన్ని రోడ్డుపైనే వదిలేసి పరిగెత్తిన సంఘటన మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం ఎంచగూడెం గ్రామంలో బుధవారం జరిగింది. ఎంచగూడెం గ్రామానికి చెందిన రుద్రారపు వీరాస్వామి (50) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. బుధవారం అతడి దహనసంస్కారాలు నిర్వహించేందుకు గాను కుటుంబసభ్యులు, బంధువులు, స్థానికులు అంతిమయాత్రగా శ్మశానవాటికకు బయల్దేరారు. వారు గ్రామశివారులో చేరుకున్న తర్వాత టపాసులు పేల్చగా వాటి పొగ, శబ్దానికి చెట్టుపై ఉన్న తేనేటీగలు ఒక్కసారిగి లేచి దాడి చేశాయి. దీంతో స్థానికులు, బంధువులు వీరస్వామి మృతదేహాన్ని రోడ్డుపైనే వదిలి పరుగు తీశారు. ఆతర్వాత వారంతా సుమారు గంట తర్వాత అక్కడికి వచ్చి వీరాస్వామి మృతదేహాన్ని తీసుకెళ్లి దహనసంస్కారాలు పూర్తి చేశారు. నిర్వహించారు. కాగా, తేనేటీగల దాడిలో కందికొండ యాకయ్య, కందికొండ మల్లయ్య, జిట్టి కొమురయ్యతో పాటు పలువురికి తీవ్రగాయాలు కావడంతో 108లో వరంగల్ జిల్లాలోని నర్సంపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

ఎంఈవోపై ఎమ్మెల్యే ఆగ్రహం

గరంగరంగా మండల సర్వసభ్య సమావేశం

మొగుళ్లపల్లి, జూన్ 12: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన బడిబాటలో భాగంగా చేపట్టే కార్యక్రమాలపై గ్రామాల్లోని ప్రజాప్రతినిధులకు సమాచారం ఎందుకు ఇవ్వలేదని ఎంఈవోపై భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఆగ్రహం వ్యక్తంచేశారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో వైస్ ఎంపీపీ రాజేశ్వర్‌రావు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈసందర్భంగా సభకు హాజరైన అధికారులు మూడునెలల్లో చేపట్టిన వివిధ పనుల ప్రగతిని చదివి వినిపించారు. దీంతో పలు గ్రామాల్లోని ఎంపీటీసీలు ఆయా గ్రామాల సమస్యలను సభ ద్వారా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ములకలపల్లిలో డబుల్ బెడ్‌రూం ఇళ్లు వివిధ


ఎంఈవోపై ఆగ్రహం వ్యక్తంచేస్తున్న ఎమ్మెల్యే సత్యనారాయణరావు

దశల్లో నిలిచిపోయాయని తన దృష్టికి వచ్చిందని, ప్రతి ఇంటికీ రూ.50వేల చొప్పున రూ.20లక్షలు కేటాయించి పూర్తిస్థాయిలో పనులు చేయాలని సంబంధిత ఏఈని ఎమ్మెల్యే ఆదేశించారు. వేములపల్లి, మేదరమెట్ల గ్రామాల్లో డబుల్‌బెడ్‌రూ ఇళ్లను కూడా పరిశీలించి వాటిని ఇందిరమ్మ ఇళ్లుగా మంజూరు చేస్తామని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే సత్యనారాయణరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రధానంగా విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించి వేలకోట్లు ఖర్చుచేయడానికి సిద్ధంగా ఉందన్నారు. సంబంధిత అధికారులు నిర్లక్ష్యం చేస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో గ్రామాల్లో విషజ్వరాలు, డెంగీ, మలేరియా, తదితర వ్యాధులబారిన ప్రజలు పడకుండా ఆర్‌డబ్ల్యూఎస్, వైద్యశాఖ అధికారులు అందుబాటులో ఉండి క్లోరినేషన్, బ్లీచింగ్‌పౌడర్ చల్లే పనులు చేపట్టాలని సూచించారు. విద్యుత్ అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలని, లూజు లైన్లు, వంగిన పోల్స్ లేకుండా చూడాలని, అవసరమైన చోట మిడిల్ పోల్స్ ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని ట్రాన్స్‌కో ఏఈ ప్రమోద్‌కు సూచించారు. అదేవిధంగా పెద్దవాగుపై ఉన్న చెక్‌డ్యామ్‌కు నాలుగు షట్టర్లు బిగించేలా చర్యలు తీసుకోవాలని ఐబీ డీఈ ఆమ్రపాలిని ఆదేశించారు. ప్రతి మండల సర్వసభ్య సమావేశానికి అధికారులు తప్పకుండా హాజరుకావాలని సూచించారు. మండలంలోని 25 గ్రామపంచాయతీలకు కేటాయించిన ప్రత్యేక అధికారులు ప్రతిరోజు ప్రజలకు అందుబాటులో ఉండి మరిన్ని సేవలందించాలన్నారు. అనంతరం మండలంలోని 25 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. సర్వసభ్య సమావేశంలో డీఆర్‌డీఏ ఏపీడీ నరేష్, జడ్పీ సీఈవో విజయలక్ష్మి, తహసీల్దార్ సునీత, జడ్పీటీసీ జోరిక సదయ్య, పీఏసీఎస్ చైర్మన్ సంపెల్లి నర్సింగరావు, ఇన్‌చార్జి ఎంపీడీవో హుస్సేన్‌తోపాటు వివిధశాఖల అధికారులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

బడిబాట పట్టిన విద్యార్థులు


వాజేడులో విద్యార్థులకు పూలు ఇచ్చి స్వాగతం పలుకుతున్న ఉపాధ్యాయులు

భూపాలపల్లిటౌన్/గణపురం, జూన్ 12: నూతన విద్యా సంవత్సరం ఆరంభమైంది. పాఠశాలలు బుధవారం పునఃప్రారంభమయ్యాయి. భూపాలపల్లి మండలం జంగేడులోని జడ్పీహెచ్ఎస్ నూతన తరగతులను ఎమ్మెల్యే సత్యనారాయణరావు ప్రారంభించారు. విద్యార్థుల సంఖ్య పెంచి నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రతి ఉపాధ్యాయుడు కృషి చే యాలని సూచించారు. గణపురం మండలంలోని మైలారం ప్రభుత్వ పాఠశాలలో కలెక్టర్ భవేశ్ మిశ్రాతో కలిసి బడిబాట కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. జడ్పీ సీఈవో విజయలక్ష్మి, డీఈవో రామ్‌కుమార్, డీఆర్డీవో నరేష్, ఎంపీడీవో భాస్కర్ పాల్గొన్నారు.

• ములుగు కలెక్టరేట్ : పాఠశాలల విద్యార్థులకు యూనిఫాం దుస్తుల పంపిణీ కార్యక్రమం ఏర్పాట్లను కలెక్టర్ ఇలా త్రిపాఠి ములుగు మండలంలోని బండారుపల్లి మోడల్ పాఠశాలలో పరిశీలించారు. నూతన విద్యాసంవత్సరానికి సంబంధించి గురువారం విద్యార్థులకు యూనిఫాం, పాఠ్యపుస్తకాలు పంపిణీ జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి సీతక్క హాజరవుతారని తెలిపారు. ఆమె వెంట డీఈవో పాణిని, జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శోభారాణి, ఉపాధ్యాయులు ఉన్నారు. ములుగు మండలంలోని బరిగలోనిపల్లి ఎంపీపీఎస్‌లో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొత్తపల్లి పోషన్న, పీఏసీఎస్ చైర్‌పర్సన్ కాగిత పద్మ-కుమారస్వామి, పంచాయతీ కార్యదర్శి అనిల్‌లు విద్యార్థులకు యూనిఫాం, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు.

• వాజేడు: పాఠశాలల పునఃప్రారంభం సందర్భంగా ఉపాధ్యాయులు వినూత్న రీతిలో విద్యార్థులకు స్వాగతం పలికారు. మండల కేంద్రంలోని జడ్పీహైస్కూల్ ఉపాధ్యాయులు తొలి రోజు పాఠశాలకు వచ్చిన విద్యార్థులకు గేటు వద్ద పుష్పగుచ్ఛాలు, పూలు అందజేశారు. . పాఠశాలలకు తోరణాలు కట్టి అలంకరించారు. అదే విధంగా బడిబాటలో భాగంలో నాగారం, జంగాలపల్లి, కాచారం, పూసూరు ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి చదివిన విద్యార్థులను ఆరో తరగతిలో చేర్పించుకొనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంఈవో వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పోరిక స్వరూప్ సింగ్, చలగురుగుల మల్లయ్య, రంగు ఆనంద్, నూనావత్ శ్రీకాంత్, జర్పుల వశ్యా తదితరులు పాల్గొన్నారు.

• కాటారం : మండలంలో ప్రభుత్వ పాఠశాలలు అరకొర సౌకర్యాల మధ్యే పునఃప్రారంభమయ్యాయి. తొలి రోజు చాలా మంది విద్యార్థులు ఎండల ప్రభావం, వేసవి సెలవుల మత్తును వీడక బడి బాట పట్టలేదు. కొంత మంది ఉపాధ్యాయులు కూడా ఆలస్యంగా రావడం కనిపించింది. గంగారం మోడల్ స్కూల్‌లో 10గంటలకు ఒక్క విద్యార్థి మాత్రమే హాజరయ్యాడు. జడ్పీహెచ్ఎస్‌లో ముగ్గురు హాజరయ్యారు. బూడిదపల్లి పాఠశాలలో ఇద్దరు విద్యార్థులకు ఉపాధ్యాయులు పాఠాలు బోధించారు. మండలంలో 3,489 మంది విద్యార్థులకు గానూ 20శాతానికన్నా తక్కువగా 666 మంది మాత్రమే హాజరయ్యారు. బాలుర, బాలికల వసతి గృహాలు మొదటి రోజు ఆలస్యంగా తెరిచారు. అలాగే మండల వ్యాప్తంగా పాఠశాలల్లో 147 మంది ఉపాధ్యాయులకు గానూ 147 మంది హాజరయ్యారని అధికారులు తెలిపారు. కొంతమంది ఉపాధ్యాయులు ఆలస్యంగా విధులకు హాజరు కాగా మరి కొందరు మధ్యాహ్నం 2 గంటలకే వెళ్లిపోయారనే ఆరోపణలున్నాయి. అలాగే కాటారం జడ్పీహెచ్ఎస్ ఆవరణలో విద్యార్థులకు ఎంపీపీ సమ్మయ్య చేతుల మీదుగా యూనిఫామ్స్, పాఠ్య పుస్తకాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఎంపీడీవో బాబు, తహసీల్దార్ నాగరాజు, హెచ్ఎం ఉమారాణి, ఎంపీటీసీ జాడి మహేశ్వరి, పాఠశాల చైర్మన్ కళ, ఉపాధ్యాయులు సమ్మయ్య, షకీల్‌ఖాన్, పద్మజ, సుజాత, కవిత, శ్రీధర్, రాజు, సతీష్, రజిత, రవీందర్, రాములు, గీత, నర్సయ్య పాల్గొన్నారు.

• మహదేవపూర్: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలన్నీ తెరచుకున్నాయి. అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని శిశు మందిర్‌లో సరస్వతీ యజ్ఞం నిర్వహించారు. పలువురు చిన్నారులకు బ్రహ్మశ్రీ చంద్రశేఖర్ శర్మ శాస్త్రోక్తంగా అక్షరాభ్యాసం నిర్వహించారు.

• వెంకటాపురం(నూగూరు) : మండలంలోని బర్లగూడెం గ్రామంలో అంగన్‌వాడీలు బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఏసీడీపీవో ముత్తమ్మ ప్రారంభించారు. అంగన్‌వాడీలు ఇంటింటికీ తిరిగి బడిబయట ఉన్న పిల్లలను గుర్తించి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. హెచ్ఎం శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి మౌనిక, అంగన్‌వాడీ టీచర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

• తాడ్వాయి: ఇందిరానగర్ జడ్పీహెచ్ఎస్‌లో పాఠశాల పునఃప్రారంభ కార్యక్రమానికి ఎంపీడీవో సుమనవాణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రభుత్వం విద్యార్థులకు అనేక సౌకర్యాలు కల్పిస్తుందని, ఇందులో భాగంగా ఉచిత దుస్తులు, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్కులు, ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనంతోపాటు తెలుగు, ఇంగ్లిష్ మీడియం మాధ్యమాల్లో నాణ్యమైన విద్యను అందిస్తుందని అన్నారు. మంచినీరు, మూత్రశాలలు, మరుగుదొడ్ల సౌకర్యం కూడా కల్పించిందని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మల్లికాంబ, మండల నోడల్ ఆఫీసర్ రేగ కేశవరావు, ఉపాధ్యాయులు రవీందర్, చంద్రారెడ్డి, రేణుక, రజిత, వెంకటలక్ష్మి, లక్ష్మయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలకు బుధవారం మండల నోడల్ ఆఫీసర్ రేగ కేశవరావు ఉచిత పాఠ్యపుస్తకాలను ప్రధానోపాధ్యాయులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాటాపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు రాజేష్, ఉపాధ్యాయులు పాపారావు, హనుమంతు, చంద్రమౌళి, సమ్మయ్య, సీఆర్పీలు పాల్గొన్నారు.

• మంగపేట : మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలు ప్రారంభమైనాయి. జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా బడీఈడు పిల్లలను ఉపాధ్యాయులు పాఠశాలల్లో చేర్పించారు. ఆయా గ్రామాల్లో విద్యార్థులతో కలిసి ర్యాలీలు నిర్వహించారు. స్కూల్ కాంప్లెక్స్ కోఆర్డినేటర్లు, హెచ్ఎంలు పాల్గొన్నారు.

• మల్హర్ : మండల కేంద్రమైన తాడిచర్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, యూనిఫారాలను ఎంపీపీ చింతలపల్లి మల్హల్‌రావు, జడ్పీటీసీ అయిత కోమలరాజిరెడ్డి పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందన్నారు. గ్రామానికి పాఠశాల దూరమైనందున తాడిచర్ల ఓసీలో బొగ్గు వెలికితీస్తున్న ఏఎమ్మార్ కంపెనీ అధికారులతో మాట్లాడి బస్సు సౌకర్యం వారం రోజుల్లో ఏర్పాటు చేస్తామని విద్యార్థులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మల్క భాస్కర్‌రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


కాటారం మండలం గంగారం మోడల్ పాఠశాల పదో తరగతిలో హాజరైన ఏకైక విద్యార్థి

బాలకార్మిక చట్టంపై పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జిల్లా జడ్జి సూర్యచంద్రకళ

ములుగు కలెక్టరేట్, జూన్ 12: బాలకార్మిక నిరోధకచట్టంపై ములుగు కోర్టు ఆవరణలో జిల్లా జడ్జి ఎస్.వి.పి.సూర్యచంద్రకళ పోస్టర్‌ను ఆవిష్కరించారు. బాలకార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బుధవారం ఈ కార్యక్రమం జరిగింది. సీనియర్ సివిల్ జడ్జి కన్నయ్యలాల్, జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ వినోద, డీసీపీవో ఓంకార్, న్యాయవాదులు మేకల మహేందర్, బానోత్ స్వామిదాస్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలి : సీపీఎం

కాకతీయఖని, జూన్ 12: సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించే రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయండని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి బందు సాయిలు బుధవారం ఒక ప్రకటనలో కోరారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 14, 15 తేదీల్లో జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్టు తెలిపారు.

మొగుళ్లపల్లిలో పెద్దమ్మతల్లి బోనాలు

మొగుళ్లపల్లి, జూన్ 12: మండలకేంద్రంలో ముదిరాజ్ కులస్థులు పెద్దమ్మతల్లి బోనాల వేడుకలను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. డీజేసౌండ్‌లు, డప్పుచప్పుళ్లు, కోలాట నృత్యాల మధ్య పెద్దఎత్తున ఊరేగింపు నిర్వహించారు. పెద్దమ్మతల్లికి నైవేద్యం సమర్పించి మేకలను బలిచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. పెద్దమ్మతల్లి బోనాల సందర్భంగా మండల కేంద్రంలో పండుగ వాతావరణం నెలకొంది. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని పూజలు చేశారు.

ఆశ్రమ పాఠశాలలను పరిశీలించిన ఏటీడబ్ల్యూవో

మహాముత్తారం, జూన్ 12: మండల పరిధి పెగడపల్లి, మాదారం గ్రామాల్లోని గిరిజన ఆశ్రమ పాఠశాలలను ఐటీడీఏ ఏటీడబ్ల్యూవో దేశ్‌రాంనాయక్ బుధవారం పరిశీలించారు. మహాముత్తారంలో ఎస్టీ బాలుర వసతి గృహాన్ని సందర్శించారు. పాఠశాలలు ప్రారంభమైన నేపథ్యంలో తరగతి గదుల్లో ఫ్యాన్లు, బల్బులు, టాయిలెట్స్‌ల మరమ్మతులకు నిధులు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఆయన వెంట ఏఈ తిరుపతి, ఉపాధ్యాయులు ఉన్నారు.

ఆదివాసీలకు న్యాయం చేయాలి

వెంకటాపురం(నూగూరు), జూన్ 12: మండలంలోని కొమరంభీంకాలనీ ఆదివాసీలకు న్యాయం చేయాలని తుడుందెబ్బ రాష్ట్ర నాయకుడు యాసం రాజు డిమాండ్ చేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట గోండ్వాన సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహారదీక్షలు మూడోరోజుకు చేరింది. బుధవారం దీక్షను ఆయన ఆయన నాయకులకు పూలమాలలు వేసి ప్రారంభించారు. ఆదివాసీల న్యాయమైన పోరాటానికి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ఆదివాసీల సాగులో ఉన్న భూములను ప్రభుత్వం ఎలా స్వాధీనం చేసుకుంటుందని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రతాప్, నర్సింహారావు, సూర్యం, రాజేష్, లక్ష్మయ్య, మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

పెసా గ్రామసభలను బలోపేతం చేయాలి

వాజేడు, జూన్ 12: ఏజెన్సీ గ్రామాల్లో పెసా గ్రామసభలను బలోపేతం చేయాలని ఏటూరునాగారం ఐటీడీఏ పెసా కో ఆర్డినేటర్ కొమురం ప్రభాకర్ అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో ఐటీడీఏ పీవో ఆదేశాలతో ఆయన గ్రామాల్లోని పెసా ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, మొబలైజర్లతో బుధవారం సమావేశమయ్యారు. ఏజెన్సీ గ్రామాలు అభివృద్ధి చెందాలంటే పెసా గ్రామ సభలతోనే సాధ్యమన్నారు. పెసా చట్టం ఏజెన్సీ ప్రాంతాలకు ఒక రక్షణ కవచం లాంటిదన్నారు. ఈ గ్రామ సభలు సక్రమంగా జరిగితేనే ఆదివాసీలకు పూర్తి న్యాయం చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పెసా మండల అధ్యక్షులు ఇండ్ల సమ్మయ్య, రమేష్, జగదీశ్, వెంకటేశ్, 17 జీపీ మొబలైజర్లు తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలపై గ్రామస్థులకు అవగాహన

మేడారం, జూన్ 12: తాడ్వాయి మండలంలోని నార్లాపూర్‌లో సీసీ కెమెరాలపై ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు గ్రామస్థులకు అవగాహన కల్పించారు.సీసీ కెమెరాల వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. గ్రామంలోని ప్రతి ఒక్కరూ సహకరించి సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు.

వరద ముంపు గ్రామాన్ని సందర్శించిన ఎస్సై

గోవిందరావుపేట, జూన్ 12: మండలంలోని వరదముంపు గ్రామమైన ప్రాజెక్టు నగర్‌ను పస్రా ఎస్సై కమలాకర్ మంగళవారం రాత్రి సందర్శించారు. గ్రామంలో వరద తాకిడి పెరిగితే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామస్థులకు సూచించారు. ఏదైనా ప్రమాదం అనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. వరద ముంపునకు గురికావడానికి అవకాశం ఉన్న ప్రాంతాలవారు వరద తాకిడిని అంచనా వేస్తూ ఉధృతి పెరిగితే ఆ ప్రాంతాన్ని ఖాళీ చేసి సురక్షిత ప్రాంతానికి చేరుకోవాలన్నారు. అనంతరం గ్రామస్థులతో కలిసి వాట్సాప్ గ్రూప్ క్రియేట్‌చేసి ఏదైనా సమాచారం ఉంటే అందులో పెట్టాలని సూచించారు.

దామెరకుంట చెరువు పరిశీలన

వెంకటాపూర్(రామప్ప), జూన్ 12: మండల కేంద్రంలోని దామెరకుంట చెరువు మత్తడిని బుధవారం అదనపు కలెక్టర్ పి.శ్రీజ పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో కలిసి చెరువు మత్తడి, కట్ట ప్రాంతాన్ని సందర్శించారు. అనంతరం అధికారులకు పలు సూచనలు చేశారు. ఆమె వెంట ఇరిగేషన్ ఈఈ నారాయణ, డీఈ రవీందర్‌రెడ్డి, ఏఈ శ్రీకాంత్, రెవెన్యూ అధికారులు ఉన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలకు పూర్వ విద్యార్థుల వితరణ

వెంకటాపురం(నూగూరు), జూన్ 12: మండల కేంద్రానికి నూతనంగా మంజూరైన జూనియర్ కళాశాల నిర్వహణకు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు బుధవారం వితరణ చేశారు. తాము చదువుకున్న పూర్వ పాఠశాలలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందని అన్నారు. ఆరోజుల్లో జూనియర్ కళాశాల లేక సుదూర ప్రాంతాలకు వెళ్లి చదువుకోవాల్సి వచ్చిందని గుర్తు చేసుకున్నారు. కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం కావడంతో ప్రచారం కోసం 15ఫ్లెక్సీలను వితరణగా అకడమిక్ ఇన్‌చార్జి అమ్మినరాజు శ్రీనివాసరావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పొన్నాడ రామకృష్ణ, జెజ్జరి సుదర్శన్, పూజారి మల్లికార్జున్, ఉప్పల హరిప్రసాద్, ధనపనేని నాగరాజు, కొండూరి ప్రసాద్, బొల్లె సునీల్, అచ్చా నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

కాటారం, జూన్ 12: పీడీఎస్ బియ్యం రవాణా చేస్తున్న వాహనాన్ని మండలకేంద్రం శివారులో బుధవారం పట్టుకున్నట్లు ఎస్సై అభినవ్ తెలిపారు. పీడీఎస్ బియ్యం తరలిస్తున్నారంటూ వచ్చిన సమాచారం మేరకు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వెంకన్న, పోలీస్ సిబ్బంది మహదేవపూర్ వైపు వెళ్తున్న వాహనాన్ని ఆపి తనిఖీ చేశారని పేర్కొన్నారు. సుమారు ఆరు క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం బస్తాలు లభ్యం కాగా వాహనాన్ని సీజ్ చేసి గారెపల్లికి చెందిన శేఖర్‌పై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

మహాసభను విజయవంతం చేయండి

టీఈఈ 1104 యూనియన్ అధ్యక్షుడు సమ్మయ్య

గణపురం, జూన్ 12: చెల్పూరు కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్టులోని టీఈఈ 1104 సంఘం ఆధ్వర్యంలో ఈనెల 14న మహాసభను నిర్వహించనున్నట్టు రీజనల్ అధ్యక్షుడు ఊరుగొండ సమ్మయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వేమూరి వెంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిబాబా, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సుధీర్, జెన్కో అధ్యక్షుడు రాజేంద్ర, కోటేశ్వర్‌రావు తదితరులు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. మధ్యాహ్నం అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగే ఈ సభకు కార్మికులు, ఉద్యోగులు పెద్ద మొత్తంలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

విద్యుదాఘాతంతో దుక్కిటెద్దు మృతి

మహాముత్తారం, జూన్12: విద్యుదాఘాతంతో దుక్కిటెద్దు మృతి చెందిన సంఘటన మండలంలో బుధవారం చోటుచేసు కుంది. కొత్తరేగులగూడెం గ్రామానికి చెందిన రైతు పెల్లి లక్ష్మారెడ్డికి చెందిన దుక్కిటెద్దు మేతకు వెళ్లగా ట్రాన్స్‌ఫార్మర్ వద్ద కరెంటు షాక్‌కు గురై మృతి చెందింది. బాధిత రైతుకు విద్యుత్ అధికారులు పరిహారం అందించాలని మాజీ సర్పంచ్ దేవేందర్‌రెడ్డి కోరారు.

గీత కార్మికుడికి గాయాలు


గాయాలపాలైన రఘుపతి

కృషకాలనీ (భూపాలపల్లి), జూన్ 12: తాటి చెట్టు ఎక్కిన గీత కార్మికుడు కింద పడిపోయి గాయాలైన సంఘటన భూపాలపల్లి మండలంలోని మోరంచపల్లిలో బుధవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ఆముదాలపల్లి రఘుపతి రోజు మాదిరిగానే బుధవారం తాటి చెట్టు ఎక్కాడు. ఈ క్రమంలో చెట్టు నుంచి కిందకు దిగుతుం డగా మోకు జారీ కింద పడ్డాడు. ఆ వెంటనే గమనించిన స్థానికులు ఆయన్ను భూపాలపల్లిలోని వంద పడకల ఆసుపత్రికి తరలించారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని గౌడ సంఘం నాయకులు చుక్క రమేష్, శ్రీపతి తిరుపతి, మెరుగ దేవేందర్, చుక్క రాములు ప్రభుత్వాన్ని కోరారు.

ఇసుక క్వారీల నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలి

గిరిజనాభ్యుదయ సంఘం అధ్యక్షుడు రవి

మంగపేట, జూన్ 12: మండల పరిధి పొద్మూరు, వాడగూడెం, మల్లూరు, రాజుపేటలోని ఇసుక క్వారీల నిర్వాహకులపై ములుగు కలెక్టర్ ఇలా త్రిపాఠి చర్యలు తీసుకోవాలని గిరిజనాభ్యుదయ సంఘం జిల్లా అధ్యక్షుడు ముద్దబోయిన రవి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏజెన్సీలో నిబంధనలకు విరుద్ధంగా ఇసుక మాఫియా ఇసుకను తరలిస్తూ సొమ్ము చేసుకుంటోందని ఆరోపించారు. దీనిపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆదివాసీ ప్రజా సంఘాల జేఏసీ నాయకులు చంద లింగయ్య, తాటి నాగరాజు, తోలం సుధాకర్, ఆక తిరుమల్‌రావు, పిట్టల సారయ్య తదితరులు పాల్గొన్నారు.

అధిక ధరలకు విత్తనాలు విక్రయిస్తే చర్యలు

వ్యవసాయ శాఖ జిల్లా అధికారి విజయ్‌చందర్

మంగపేట, జూన్, 12: విత్తనాలను నిబంధనలు అతిక్రమించి అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని వ్యవసాయ శాఖ జిల్లా అధికారి విజయ్‌చందర్ హెచ్చరించారు. మండలంలోని కమలాపురం, మంగపేట, బోరునర్సాపురం, తిమ్మంపేట, మల్లూరు, చుంచుపల్లి, రాజుపేట, రమణక్కపేట, రామచంద్రునిపేట, అకినేపల్లి-మల్లారంలో విత్తన, పురుగు మందుల షాపులను ఆయన బుధవారం తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్లు, బిల్ బుక్కులు పరిశీలించారు. విత్తనాలు, ఎరువుల విక్రయాల్లో నిబంధనలు పాటించాలని, లేదంటే చర్యలు తప్పవని అన్నారు. ఆయన వెంట వ్యవసాయ మండల అధికారి చేరాలు, డీలర్ల ప్రెసిడెంట్ చంద్రశేఖర్ ఉన్నారు.

ఐఐటీ విద్యార్థిని పల్లవికి 'హెల్పింగ్ హ్యాండ్' సాయం

తాడ్వాయి, జూన్ 12: ములుగు జిల్లా తాడ్వాయి మండలం నార్లాపూర్ గ్రామానికి చెందిన సంకే పల్లవి ఇటీవల వెలువడిన గేట్ ఫలితాల్లో జాతీయ స్థాయిలో 104వ ర్యాంకుతో ఐఐటీ ముంబాయిలో సీటు(ఎంటెక్) సాధించింది. అయితే ఐఐటీలో ప్రవేశ రుసుము మొత్తం చెల్లించే ఆర్థికస్తోమత ఆమె కుటుంబానికి లేకపోవడంతో సాయం అందించేందుకు దాతలు ముందుకు వస్తున్నారు. ఈ క్రమంలో హెల్పింగ్‌హ్యాండ్స్ సభ్యుడు వై.కిషోర్(డిప్యూటీ తహసీల్దార్) ద్వారా విద్యార్థిని పరిస్థితిని తెలుసుకున్న తెలంగాణ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ హెల్పింగ్‌హ్యాండ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గాయక్వాడ్ తులసీదాస్ మూంగ్ హైదరాబాద్‌లోని సచివాలయంలో విద్యార్థిని పల్లవిని సన్మానించి ఉన్నత చదువులకు రూ.50వేలను చెక్కురూపంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్‌హ్యాండ్స్ ప్రధాన కార్యదర్శి జె.దేవేందర్, కోశాధికారి బి.గుణవంత్, సంయుక్త కార్యదర్శి జి.ప్రశాంత్‌కుమార్, ఉపాధ్యక్షులు ఎం.రమేష్, సీహెచ్.గంగలక్ష్మి, బి.సోమన్న, ఎ.ప్రసాద్, శ్యామ్‌సుందర్, ఎం.రామేశ్వర్‌రావు, కె.స్వామి, ఎస్.కిషోర్, పరశురాం, పి.రవి, టి, ఉమ, తదితరులు పాల్గొన్నారు.

వైద్యులు అప్రమత్తంగా ఉండాలి

భూపాలపల్లి కలెక్టర్ భవేష్ మిశ్రా


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ భవేష్ మిశ్రా

భూపాలపల్లి కలెక్టరేట్, జూన్ 12: సీజనల్ వ్యాధుల పట్ల వైద్య ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ భవేష్ మిశ్రా ఆదేశించారు. కలెక్టరేట్‌లో వైద్య ఆరోగ్యశాఖపై ఆయన బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ జిల్లాలోని వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో మారుమూల మండలాలైన పలిమెల, మహాముత్తారం, కాటారంలో ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. సీజనల్ అంటువ్యాధుల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. మలేరియా, చికెన్‌గున్యా, డెంగీ తదితర వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆయుష్మాన్ భారత్, జాతీయ ప్రమాణాల ఆరోగ్య నివేదిక గురించి సమీక్షించడంతో పాటు అత్యవసర మందులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. మొగుళ్లపల్లి, అంబటిపల్లి పీహెచ్‌సీల్లో సౌకర్యాల కల్పనకు నిధులు మంజూరు చేయనున్నట్లు చెప్పారు. వర్షాకాలంలో క్షేత్రస్థాయి పరిశీలనకు కోసం వైద్యసిబ్బందికి ద్విచక్రవాహనాలను అందించనున్నట్లు తెలిపారు. మాతాశిశు సంరక్షణలో భాగంగా మెడికల్ ఆఫీర్లు చర్యలు చేపట్టాలని, లింగ నిష్పత్తి తేడా ఉన్న నేపథ్యంలో సమీక్షించాలన్నారు. ఈ సమావేశంలో డీఎంహెచ్‌వో మధుసూదన్, డిప్యూటీ డీఎంహెచ్‌వో కొమురయ్య, వైద్యకళాశాల ప్రిన్సిపాల్ రాజుదేవిడ్, చిట్యాల ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Classifieds
Wanted Real Estate Health Beautician Jobs For Sale

WANTED
★ హాస్పిటల్‌లో పనిచేయుటకు ఫార్మసిస్ట్, రిసెప్షనిస్ట్ మరియు సిస్టర్స్ కావలెను. కాకాజీ కాలనీ, హనుమకొండ. సెల్ : 9989510003
AJW-188126

సెక్యూరిటీ గార్డ్స్ & సూపర్‌వైజర్స్ కావలెను
★ హన్మకొండ, వరంగల్ లోకల్‌లో పనిచేయుటకు సూపర్‌వైజర్స్, సెక్యూరిటీ గార్డ్స్ అర్జెంటుగా కావలెను. 8 గం., 12 గం. డ్యూటీలు కలవు. జీతం : 12,000 - 14,000/-. సంప్ర. 8309693457
AJW-188125

WANTED
★ జనగామ జిల్లా కేంద్రంలో జూనియర్ కళాశాలలో విద్యార్థులను అడ్మిషన్స్ చేయడానికి PRO's & Lecturers కావలెను. @ 9515137392
AJW-7603

WANTED
★ వరంగల్ పోచమ్మమైదాన్‌లోని ప్రముఖ జూనియర్ కాలేజీలో పనిచేయుటకు Tutor & Wardens (Male) కావలెను. సంప్ర. 9963871490
AJW-188230

WANTED
★ Wanted Teacher at SISHU VIDYA VIHAR for Classes LKG & UKG. Diesel Colony, Kazipet. Cont : 9963801098
AJW-188230

WANTED TEACHERS
★ Pre-Primary - Female Teachers, Primary - Maths, Hindi, High School - Telugu, Hindi, Social, P.E.T. (Unmarried). Cont : New Vision High School, near Girnibavi, Vil. Laknepally, Md. Narsampet, Dist. WGL. 9550633524, 9849464751
AJW-188256

వెంటనే కావలెను
★ హన్మకొండ జిల్లా, హసన్‌పర్తి మండలము, ఎల్లాపూర్ గ్రామ శివారులోని బాపుపేట క్రాస్ వద్ద గల ప్రైవేట్ రెసిడెన్షియల్ స్కూల్‌లో పనిచేయుటకు వార్డెన్స్ (Male), PET (Female) కావలెను. ఆసక్తి కలిగిన వారు వెంటనే సంప్రదించండి 9440987399
AJW-27577

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడీవీటీ

అడ్మిషన్స్‌కి సంప్రదించండి
★ నర్సింగ్, పి.టి., అగ్రికల్చర్, వెటర్నరీ, ఎమ్.ఎల్.టి., డి.ఎమ్.ఎల్.టి., అనస్థీషియా, ఆపరేషన్ థియేటర్, రేడియోగ్రఫీ, ఆప్తాల్మిక్, ఆప్టోమెట్రీ. అర్హత : SSC, Inter, Degree. Cont : 9177631014
AJW-188123

FREE TRAINING
★ Free Training ద్వారా తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించుకునే అవకాశం కలదు. విద్యార్థులు, చిరువ్యాపారులు, రిటైర్డ్ ఉద్యోగులు, గృహిణులు, అర్హత : కేవలం పట్టుదల. సంప్ర. 9059789552, 9000544402
AJW-188229

ఉద్యోగ అవకాశాలు
★ యాదగిరి గుట్ట హైదరాబాద్ లోని ప్రముఖ రియల్ ఎస్టేట్ నందు పనిచేయుటకు మంచి నైపుణ్యము గల యువకులు కావలెను. జీతం : 10,000 నుండి 30,000 వరకు ఆసక్తి గలవారు సంప్రదించగలరు. షరతులు వర్తిస్తాయి. సంప్ర : సెల్ : 97011 16106, 99638 74875
AJK-185880

TO-LET
★ REC పెట్రోల్ పంప్ (తారా గార్డెన్ ఎదురుగా) మెయిన్ రోడ్‌లో 1780 చ.అ. విస్తీర్ణములో గ్రౌండ్ ఫ్లోర్ బిల్డింగ్ మరియు 3000 చ.అ. విస్తీర్ణములో గల వర్క్‌షాప్ పూర్తి కవరేజ్ షెడ్‌లో టూ వీలర్స్, ఫోర్ వీలర్స్ షోరూంలకు, బ్యాంకులకు, వ్యాపార సంస్థలకు కిరాయకు ఇవ్వబడును. సంప్ర. 9704445770, 8897678810
AJW-5964

ఒరిజినల్ సర్టిఫికేట్స్ పోయినవి
★ నేను విస్లావత్ రూపేష్ పవార్ S/o. విస్లావత్ మధు పవార్, వయస్సు : 26 సం.లు, వృత్తి : స్టూడెంట్, (NIT, Warangal. Roll No.163268) కాజీపేట నుండి హన్మకొండకు ఆటోలో వెళ్తుండగా నా యొక్క బిటెక్ సర్టిఫికేట్స్ పోయినవి. దొరికినవారు ఈ నంబర్‌కు సంప్రదించగలరు. సెల్ : 9603342668
AJW-14230

ప్రకటనల కొరకు సంప్రదించండి
హన్మకొండ 9985400013 8978510273
వరంగల్ 9985406150 9985408173
జనగామ 9866431354
మహబూబాబాద్ 9985418040
తొర్రూర్ 9985418040
నర్సంపేట 9985418040
భూపాలపల్లి 9985401232
పరకాల 9985401232